www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక


NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 247 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 26 బుధవారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 247 | Rangareddy | Editor : Yela.Purushotham | 26 Wednesday ,November 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# మోగిన పంచాయతీ గంట

## భార్యలను రంగంలోకి దింపడానికి వ్యూహం రచిస్తున్న నాయకులు







- గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి
- రిజర్వేషన్లు ఖరారు చేసిన అధికారులు
- తారు మారైన నేతల తలరాతలు

**రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):** రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎన్నికల నగారా మోగిస్తూ ఎలక్షన్ కమీషన్ నిర్ణయం తీసుకోవడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. గ్రామ పంచాయతీల వారీగా సర్పంచ్ స్థానాలతో పాటు వార్డుల వారీగా ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో నేతలు పంచాయతీ పోరుకు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు రిజర్వేషన్లు తారుమారు కావడంతో పంచాయతీ పరిధిలో దిగాలి అనుకున్న రాజకీయ నాయకులు తమ భార్యామణులను బరిలో దింపడానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన రాజకీయ నాయకులకు రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ తీపి కబురు చెప్పింది. పంచాయతీ పోరుపై రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకోవడంతో ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసింది. పాత రిజర్వేషన్లకు అనుగుణంగా ఎన్నికలకు సిద్ధమని ప్రభుత్వం హైకోర్టుకు తేల్చి చెప్పడంతో ఎలక్షన్ కమీషన్ పంచాయతీ పోరుకు నగారా మోగించింది. డిసెంబర్ లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎలక్షన్ కమీషన్ ప్రకటించడం....అధికారులు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాల తోపాటు వార్డుల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేయడం అనే అంశాలు చక చకా జరిగిపోయాయి. దీంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. సర్పంచ్ స్థానాల తోపాటు వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో పంచాయతీ పోరుకు నేతలు సిద్ధమవుతున్నారు. అయితే పలు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలకు సిద్ధమైన నాయకుల ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లినట్లు అయింది. తాము బరిలో దిగాలి అనుకున్న స్థానాలు ఇతర వర్గాలకు రిజర్వు కావడం, మరి కొన్నిచోట్ల మహిళలకు రిజర్వు కావడంతో నాయకులు తలలు బాదుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లతో డీలాపడ్డ నాయకులు మహిళలకు కేటాయించిన స్థానాల్లో తమ భార్యామణులను బరిలో దింపడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మరికొన్ని చోట్ల ఇతర వర్గాలకు రిజర్వ్ అయిన స్థానాల్లో తమ అనుచరులను బరిలో దింపడానికి నాయకులు వ్యూహాలు రచిస్తున్నారు. దీంతో శీతాకాలంలో గ్రామాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

# ఇందిరమ్మ చీరలు... ఇంటింటా ఆనందం





- మహిళా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట
- మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం
- పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న
- పోచారంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 ( నగరనిజం ) :** ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ, మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న అన్నారు. మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతిలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మంగళవారం ఆయన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాళ్ళపల్లి మాట్లాడుతూ... మహిళలు ఆత్మగౌరవంతో స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, అన్ని రంగాల్లో వారికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి, రాష్ట్ర ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గతంలో కన్నా నాణ్యమైన చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. ప్రతి మహిళా ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. మహిళలకు చీర, సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం సాంప్రదాయం అన్నారు. గతంలో కన్నా నాణ్యమైన చీరలను ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తుందన్నారు. ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం అందిస్తుందని, ఎవరూ ఆందోళన చెందొద్దని అన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రతి మహిళా స్వయం సహాయక గ్రూపులలో చేరి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అర్హులైన మహిళలకు విడతల వారీగా ప్రభుత్వం చీరలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం, మహిళా సంఘాల సభ్యులు శ్యామల, రమాదేవి, నాయకులు తాళ్ళపల్లి వెంకటేష్, శివ, రామకృష్ణ, కిషోర్, నర్సింహ, మహిళలు, పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం





- స్పీకర్ చేతుల మీదుగా చేప పిల్లల పంపిణీ
- మోమిన్ పేట్ మండలంలోని లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- మోమిన్ పేట్ మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్పీకర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం:**మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పెద్ద మొత్తంలో చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం మోమిన్ పేట్ మండలం నందివాగు చెరువులో చేప పిల్లల విడుదల, మండల కేంద్రంలోని రైతు వేదికలో 48 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, దేవరంపల్లి, చక్రంపల్లి గ్రామాల్లో 3 కోట్ల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను సభాపతి చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో సభాపతి మాట్లాడుతూ... మత్స్యకారుల కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. నంది వాగు చెరువులో లక్ష 92 వేల చేప పిల్లలను వదలడం జరుగుతుందని సభాపతి తెలిపారు. మత్స్య సహకార సంఘ భవనాలకు తన వంతు కృషి చేస్తానని సభాపతి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలతోపాటు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని సభాపతి తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఆడపడుచును గౌరవించుకునే విధంగా నాణ్యమైన చీరలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.రాధారులకు ప్రాధాన్యత కల్పిస్తూ రోడ్ల నిర్మాణానికి ఆర్ అండ్ బి ద్వారా 554 కోట్లు, పంచాయతీరాజ్ ద్వారా160 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.మత్స్యకార అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ... మహిళా మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ప్రతి మత్స్య సహకార సంఘంలో వందకు 100 సభ్యత్వం కలిగి ఉండాలని ఆయన సూచించారు. మత్స్య సహకార సంఘంలో ఉన్న సభ్యులు అకాల మరణం చెందినట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 7 లక్షల రూపాయల నష్టపరిహారం అందిస్తుందని ఆయన తెలిపారు. మత్స్య సహకార సంఘాలకు స్వంత భవనాలు ఉండేవిధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి, మండల ప్రత్యేక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ రవిందర్ , ఎంపీడీఓ సృజన, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి , నందీవాగు చెరువు చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.









## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్

- శబరిమల నుండి తిరుపతికి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న శివ ముదిరాజ్






**రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం నాడు తిరుమల తిరుపతికి చేరుకున్న తీగల శివ ముదిరాజ్.... కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మూడు రోజుల క్రితం శంషాబాద్ నుండి శబరిమల క్షేత్రాలకు వెళ్లిన సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ సారధ్యంలోని అయ్యప్ప స్వాముల బృందం.... శబరి గిరీశుడిని దర్శించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తిరుగు ప్రయాణంలో శబరిమల నుండి తిరుపతికి చేరుకున్న ఆయన.... స్వామివారి దర్శనం చేసుకుని హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, అన్నదాతలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తీగల శివ ముదిరాజ్ తెలిపారు.

### బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్న గులాబీ నేత బూరుకుంట సతీష్

- ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సతీష్





**రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ బూరుకుంట సతీష్ బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. మంగళవారం నాడు హైదరాబాద్ లోని చారిత్రక బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఎల్లమ్మ తల్లికి పవిత్రమైన దినం కావడంతో డీసీసీబీ డైరెక్టర్, మల్కారం సహకార బ్యాంకు మాజీ చైర్మన్ బూరుకుంట సతీష్ తో పాటు నర్కూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్ లింగం, శ్రీశైలం, జంగారావు, శ్రీకాంత్ ముదిరాజ్ తదితర నేతలు ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కోరిన కోరికలు తీర్చే బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సతీష్ వెల్లడించారు. ప్రజలతో పాటు రైతాంగం సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సతీష్ తెలిపారు.

# మహిళలకు చీర, సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ సాంప్రదాయం





- ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డలకే అధిక ప్రాధాన్యం
- మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికల గోవర్దన్ రెడ్డి
- రంగాపూర్ లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 ( నగరనిజం ) :** ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ, మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇటికల గోవర్దన్ రెడ్డి అన్నారు. మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతిలో భాగంగా మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మంగళవారం ఆయన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఆత్మగౌరవంతో స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, అన్ని రంగాల్లో వారికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి, రాష్ట్ర ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. గతంలో కన్నా నాణ్యమైన చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. ప్రతి మహిళా ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. మహిళలకు చీర, సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం సాంప్రదాయం అన్నారు. గతంలో కన్నా నాణ్యమైన చీరలను ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తుందన్నారు. ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను ప్రభుత్వం అందిస్తుందని, ఎవరూ ఆందోళన చెందొద్దని అన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, చిలుకూరి పవన్, కమలాకర్, మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శిలూ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్
- మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 ( నగరనిజం ) :** మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం పెత్తుల్ల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడూరి రమేష్ మాట్లాడుతూ... మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. గతంలో కన్నా నాణ్యమైన చీరలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జక్కుల మల్లేశ్, భాగ్యమ్మ, గంగమ్మ, మమత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బస్వాయపల్లి లో బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

- బస్వాయపల్లి నుండి నందిపేట వరకు బిటి రోడ్డు కోసం 2కోట్ల 55లక్షల నిధులు మంజూరు





**నవంబర్ 25,(నగరనిజం ప్రతినిధి)** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం బస్వాయపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మంగళవారం రోజు పర్యటించారు. ఈ సందర్భంగా బస్వాయపల్లి గ్రామం నుండి నందిపేట వరకు బీటి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగింది. బీటీ రోడ్డు లేక ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు కోట్ల యాభై ఐదు లక్షలు నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విక్రవర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కుర్వ శివకుమార్, బాలరాజు, గోవర్ధన్ నాయి, ఫకృద్దీన్ ఆటో సాయిలు, లక్ష్మినారాయణ, శ్రీహరి, సురేష్, శంకర్ రాజు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వలిగొండ మండలంలో రిటర్నింగ్ అధికారులకు శిక్షణా తరగతులు





- అడిషనల్ కలెక్టర్ పాల్గొని మార్గనిర్దేశం

**వలిగొండ నవంబర్25( నగర నిజం )** యాదాద్రి-భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో ఈ రోజు నిర్వహించిన రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణా తరగతికి స్థానిక సంస్థల గౌరవనీయ అడిషనల్ కలెక్టర్ గారు హాజరై అధికారులకు కీలక మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి శ్రీ జి. జలంధర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీమతి సయ్యద అర్జుమన్ బాను, సూపరింటెండెంట్ శ్రీ యం.డి. నిరంజన్, అలాగే కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడిన మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలు, పారదర్శకత, బాధ్యతాయుత ధోరణి, ఓటర్లకు సేవలందించే విధానం తదితర అంశాలపై అధికారులకు విపులంగా శిక్షణ ఇవ్వడం. జరిగింది ఈకార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి నిష్పక్షపాతంగా, ఖచ్చితంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా నిర్వహించారు.

# జెడ్పీ మాజీ చైర్మన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నేతల అభినందనలు






- సునీతా మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు గడ్డం శేఖర్ యాదవ్, జెల్లపల్లి నరేందర్

**రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):** వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ప్రభుత్వ చీఫ్ వి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి పట్నం సునీతా మహేందర్ రెడ్డి కి పలువురు శంషాబాద్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాడు పట్నం సునీతా మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఆమె నివాసానికి వెళ్లిన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, నర్కూడ అశోక్, శేఖర్ గుప్తా, మహమ్మద్ నజీర్ బాయ్, పెద్దతూప్ర రమేష్, జిపి పాల్సన్ తదితర నేతలు కార్యకర్తలు.... సునీతా మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సునీతా మహేందర్ రెడ్డి కి గడ్డం శేఖర్ యాదవ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దేవుడి ఆశీస్సులతో సునీతా మహేందర్ రెడ్డి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు జెల్లపల్లి నరేందర్, గడ్డం శేఖర్ యాదవ్ తదితర నేతలు ఆకాంక్షించారు.

# వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి





- భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి
- 3508 స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 ( నగరనిజం ) :** వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో గల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని శాస్త్ర గార్డెన్ లో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకం మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని 3508 స్వయం సహాయ సంఘాల సభ్యులకు 4 కోట్ల 43 వేల 782 రూపాయల వడ్డీ రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కె.గురునాథ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, తహశీల్దార్ సునీతా రెడ్డి, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కళ్ళపల్లిలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 ( నగరనిజం ) :** యాచారం మండల పరిధిలోని తక్కళ్ళపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తాజా మాజీ సర్పంచ్ కంబాలపల్లి సంతోష రమేష్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఇందిరమ్మ చీరలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేశ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు తీగల నందిని, కోశాధికారి కంబాలపల్లి పుల్లమ్మ, కారోబార్ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కంబాలపల్లి నిర్మల, వివిధ సంఘాల సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా గోల్డెన్ కేర్ కార్యక్రమం

- మహేశ్వరం సీఐ హెచ్ వెంకటేశ్వర్లు




**మహేశ్వరం,నవంబర్ 25, (నగరనిజం) :**వృద్ధులు సమాజానికి మూల స్తంభాల్లాంటివారని అలాంటి వారికి అండగా ఉండటం మన బాధ్యతని మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సెక్యూరిటీ కౌన్సిల్ గోల్డెన్ కేర్ కార్యక్రమాన్ని ఆయన మరింత బలోపేతం చేస్తున్నారు. మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిగిరి పురం గంగారం కల్వకోల్, ఆకన్ పల్లి తదితర గ్రామాల్లో ఒంటరిగా జీవిస్తున్న 60 ఏళ్లకు పైబడిన వృద్ధులను గుర్తించి వారి వ్యక్తిగత వివరాలు సేకరించి నిత్యం భద్రత భరోసా కల్పిస్తున్నారు. నిత్యవసరం సరుకులు పండ్లు తోపాటు అనారోగ్యంతో ఉన్న వృద్ధులకు మందులు అందజేస్తున్నారు. వృద్ధుల ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని చలికి ఇబ్బంది లేకుండా స్వెటర్లు తోపాటు చలికి కప్పుకోవడానికి దుప్పట్లను సైతం పంపిణీ చేస్తున్నారు. వృద్ధుల కోసం వారానికి రెండు సార్లు ఎస్సై తో పాటు పెట్రోలింగ్ సిబ్బంది వారి ఆరోగ్య వివరాలతో పాటు భద్రత పరిస్థితులు తెలుసుకుంటున్నారు. వృద్ధుల పట్ల పోలీసులు చూపిస్తున్న చొరవ ఎంతో గొప్పదని మండల ప్రజలు మహేశ్వరం పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మహిళా ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### మహిళ సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలు

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం** :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం జిల్లాలో 9,232 స్వయం సహాయక సంఘాల మహిళలకు 7.38 కోట్ల రూపాయలు జులై , 2025 వరకు వడ్డీ లేని రుణాలు ముఖ్య మంత్రి గారి చేతుల మీదుగా విడుదల చేయగా ఈ రోజు స్వయం సహాయక సంఘాల మహిళల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పరిగి 2781 సంఘాలకు 2.23 ,కోడంగల్ 1,101 సంఘాలకు 0.84, తాండూర్ 2,113సంఘాలకు 1.77, వికారాబాద్ 2,664 సంఘాలకు 2.20 కోట్ల రూపాయలు , నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు జమ చేయడం జరిగిందన్నారు.

# తొండుపల్లి వద్ద దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

- ఇందిరమ్మ కాలనీ వద్ద ప్రభుత్వ భూముల కబ్జా పై ఎమ్మార్వో కు ఫిర్యాదు
- శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ కు మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య గౌడ్ తో పాటు పలువురు నేతల ఫిర్యాదు
- సర్వే నంబర్ 163 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారని నేతల ఫిర్యాదు
- బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎమ్మార్వో రవీందర్ దత్
- 163 లోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకుం టున్నారు
- ఎమ్మార్వో రవీందర్ దత్ కు లిఖితపూర్వకంగా పిర్యాదు



**రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):** అధికారుల ఆలనా పాలనా లేకపోవడంతో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. భూముల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వ భూములను గుటకాయ స్వాహా చేసేస్తున్నారు. తాజాగా శంషాబాద్ మండలం లోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ వద్ద విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని స్థానిక నేతలు ఎమ్మార్వో రవీందర్ దత్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్ సారధ్యంలో స్థానిక నేతలు పలువురు మంగళవారం నాడు ఎమ్మార్వో రవీందర్ దత్ ను కలిసి భూకబ్జాలను అడ్డుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గతంలో రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శంషాబాద్ మండలం లోని తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ వద్ద సర్వే నంబర్ 163 లోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. గూడు లేని నిరుపేదలను ఎంపిక చేసి అప్పటి ఎమ్మార్వో మధు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని తొండుపల్లి మాజీ సర్పంచ్ కొమ్ముగంటి అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ నేత రాచమల్ల జయసింహ, బీజేవైఎం నేత శ్రీనివాస్ యాదవ్, అశోక్ తదితర నేతలు ఎమ్మార్వో రవీందర్ దత్ కు తెలిపారు. అయితే రెవెన్యూ అధికారులు రూపొందించిన లేఅవుట్ ప్రకారం లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశాక ఇంకా 22 ప్లాట్లను ఎవరికీ కేటాయించలేదని వారు ఎమ్మార్వో దృష్టికి తీసుకొచ్చారు. అయితే భూముల ధరలకు రెక్కలు రావడంతో కొందరు భూకబ్జాదారులు ఇందిరమ్మ కాలనీ వద్ద సర్వే నంబర్ 163 లోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని కొమ్ముగంటి అంజయ్య గౌడ్, రాచమల్ల జయసింహ, బాత్కు శ్రీనివాస్ యాదవ్, తదితర నేతలు ఎమ్మార్వో రవీందర్ దత్ కు లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. కొందరు బాధ్యతాయుతమైన వృత్తిలో ఉన్నవారు కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని వారు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. అధికారులు తక్షణమే స్పందించి తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ వద్ద సర్వే నంబర్ 163 లో అక్రమలకు గురవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు.

**పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం -ఎమ్మార్వో రవీందర్ దత్**

నేతల ఫిర్యాదుకు స్పందించిన శంషాబాద్ ఎమ్మార్వో రవీందర్ దత్ తొండుపల్లి ఇందిరమ్మ కాలనీ వద్ద సర్వే నెంబర్ 163 లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని నేతలకు హామీ ఇచ్చారు. ఈ విషయంపై శుక్రవారం నాడు ఇందిరమ్మ కాలనీని సందర్శించి విచారణ జరుపుతామని చెప్పారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


- ఐసీడీఎస్ సుపర్ వైజార్ కల్పన
- లింగంపల్లి పాఠశాలలో బాల్య వివాహాలపై సదస్సు




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 25 ( నగరనిజం ) :** బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్పన అన్నారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐసీడీఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలురకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. బాల్య వివాహం జరిపించడం చట్టరీత్యా నేరమన్నారు. చిన్నారుల బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాల్య వివాహాలు ఎవరైనా చేస్తుంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. బాలికల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించిన వారికి ఒక లక్ష రూపాయల జరిమానా, 2 సంవత్సరాలు కారాగార జైలుశిక్ష విధించబడునని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం విధ్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, రంగోలి, తదితర ఆటలు నిర్వహించి బహుమతులను అందజేశారు. బాల్య వివాహాలు నిషేధించండి... బాల్యాన్ని రక్షించండి అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు స్వరూప, సుమిత్ర, కలమ్మ, ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ నర్సింగ్ కు సీపీఐ నేతల బాసట

- వైద్యం కోసం ఆర్థిక సాయం అందించిన సీపీఐ నేతలు
- శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రిలో నర్సింగ్ ను పరామర్శించిన పార్టీ జిల్లా, రాష్ట్ర నేతలు పాలమాకుల జంగయ్య,పానుగంటి పర్వతాలు, రాచమల్ల యాదగిరి,అన్నెపు ప్రభు ముదిరాజ్, నర్రాగిరి



**రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):** తీవ్ర ఆరోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంషాబాద్ జర్నలిస్ట్, టీడబ్ల్యూజే సభ్యుడు మంచర్ల నర్సింగ్ రావు కు సీపీఐ నేతలు బాసటగా నిలిచారు. శంషాబాద్ లోని లిమ్స్ ఆస్పత్రిలో నర్సింగ్ ను పరామర్శించిన ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా నేతలు....ఆర్థిక సాయం అందించారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన జర్నలిస్ట్ వి6 మరియు వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో పాటు గుండెపోటుతో తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బంజారాహిల్స్ లోని స్టార్ హాస్పిటల్ లో 5 రోజుల పాటు చికిత్స పొందిన జర్నలిస్ట్ నర్సింగ్.... ప్రస్తుతం శంషాబాద్ లోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో కోలుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు సీపీఐ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, సీపీఐ శంషాబాద్ మండల అధ్యక్షుడు నర్రాగిరి, రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్, పార్టీ నేతలు మామిడి ప్రవీణ్ గౌడ్, రాజు గౌడ్, బద్దం శివారెడ్డి తదితర నేతలు శంషాబాద్ లోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు నర్సింగ్ రావు ను పరామర్శించారు. ఈ మేరకు నర్సింగ్ వైద్య ఖర్చులకోసం 12 వేల ఆర్థిక సాయం అందించారు. దేవుడి దయతో జర్నలిస్ట్ నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా కమ్యూనిస్టు నేతలు పాలమాకుల జంగయ్య,పానుగంటి పర్వతాలు, రాచమల్ల యాదగిరి, నర్రాగిరి, అన్నెపు ప్రభు ముదిరాజ్ ఆకాంక్షించారు. నిత్యం వార్తల సేకరణలో క్షణం తీరిక లేకుండా గడిపే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వారు సూచించారు. మరోవైపు జర్నలిస్టులను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సీపీఐ నేతలు సూచించారు.

# శంషాబాద్ మండలంలో సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- రిజర్వేషన్లను ప్రకటించిన శంషాబాద్ ఎంపీడీవో మున్నీ





**రాజేంద్రనగర్,నవంబర్ 25 (నగరనిజం ప్రతినిధి):** గ్రామపంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని వివిధ గ్రామ పంచాయతీలకు అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు. జనాభా ప్రాతిపదికన, రొటేషన్ విధానంతో గతంలో ఉన్న రిజర్వేషన్లకు అనుగుణంగా సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ మేరకు శంషాబాద్ ఎంపీడీవో మున్నీ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనను విడుదల చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..... శంషాబాద్ మండలం లోని అలీకోల్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఎస్టీ (జనరల్), బోటి గూడ గ్రామపంచాయతీ ఎస్సీ (జనరల్), చౌదరిగూడ బీసీ (మహిళ), జూకల్ జనరల్, కాచారం బీసీ జనరల్, కవ్వ గూడ జనరల్ (మహిళ), మదనపల్లి జనరల్ (మహిళ), మదనపల్లి కొత్త తండా ఎస్టీ(మహిళ), మదనపల్లి పాత తండా ఎస్టి (మహిళ), మల్కారం జనరల్, ముచ్చింతల్ ఎస్సీ (జనరల్), ననాజీపూర్ ఎస్సీ (మహిళ), నర్కూడ బీసీ (జనరల్), పాల్మాకుల్ జనరల్, పెద్ద షాపూర్ జనరల్ (మహిళ), పెద్ద షాపూర్ తాండ ఎస్టీ (జనరల్), పెద్దతూప్ర జనరల్ (మహిళ), పెద్ద తూప్రా తాండ ఎస్టీ (జనరల్), పిల్లోని గూడ ఎస్సీ (మహిళ), రామానుజాపూర్ ఎస్టి (మహిళ), సుల్తాన్ పల్లి జనరల్ గా రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి వార్డుల వారీగా రిజర్వేషన్లను సైతం అధికారులు ఖరారు చేశారు.అయితేనేడు,లేదా రేపు ఎలక్షన్ నోటిఫికేషన్ రాగానే గ్రామాల్లో పంచాయతీ పోరు మొదలు కానుంది.

# వన్యప్రాణి సంరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శం

- టైగర్ సేఫ్టీ అండ్ మానిటరింగ్ సెల్ ప్రారంభించడం హర్షణీయం
- అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం :**వన్యప్రాణి సంరక్షణ చేయడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలో వన్యప్రాణి భద్రతా టీం చేస్తున్న పనిని ఆమె అభినందించారు. మంగళవారం తెలంగాణ సచివాలయం లోని తన చాంబర్ లో... దేశంలోనే మొదటిసారి ఇలాంటి టైగర్ ప్రొటెక్షన్ సెల్ ను ఆమె ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ అంశాన్ని నవంబర్ 28న ఐసీసీసీ, హైదరాబాద్‌లో జరుగబోయే తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తానని మంత్రి ఫారెస్టు ఉన్నతాధికారులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... అటవీ, జూ శాఖల అధికారులు, సిబ్బంది వన్యప్రాణి రక్షణ కోసం ఇంకా ఎక్కువ నిబద్ధతతో పనిచేయాలని ఆమె ప్రోత్సహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో, వన్యప్రాణుల భద్రతకు, ప్రజల రక్షణకు కొత్తగా హైటెక్ టైగర్ మానిటరింగ్ సెల్ మరియు కమాండ్ హబ్ ఏర్పాటయిందని మంత్రి వివరించారు. ఈ పరిణామంతో పులుల సంచారం, టైగర్ రిజర్వులను తక్షణమే పర్యవేక్షించవచ్చని తెలిపారు. హైదరాబాదులోని స్టేట్ కమాండ్ సెంటర్‌కు, మన్ననూరు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), మంచిర్యాల (కవల్ టైగర్ రిజర్వ్)లోని కొత్త రీజినల్ సెంటర్లు జత చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. పులుల కదలికలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు సీసీటీవీలు, కెమెరా ట్రాప్స్, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను ఉపయోగిస్తున్నామని మంత్రి చెప్పారు. దీంతో వేటగాళ్ల ప్రవేశం లేదా అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి అడ్డుకోవచ్చని వివరించారు. దాంతోపాటు, అటవీ ప్రాంతాల పక్కన నివసించే ప్రజల రక్షణ కూడా ఈ వ్యవస్థతో మరింత బలపడుతుందని తెలిపారు. పులి గ్రామాలకు చేరువైనప్పుడు వెంటనే అలర్ట్ వచ్చి, బృందాలు త్వరగా స్పందించి ప్రమాదాన్ని నివారించగలవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ప్రతి రోజూ సాయంత్రం 5:30లోపు ఫీల్డ్ ఆఫీసర్లు తమ నివేదికలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని సమావేశంలో మంత్రికి అధికారులు వివరించారు. దాంతో ప్రభుత్వం ప్రతిరోజూ పక్కా సమాచారం పొందుతూ వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డేటాను TGFMIS పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామని చెప్పారు. టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణ మరింత బలపడుతున్నదని గుర్తు చేశారు. ఈ కొత్త టైగర్ మానిటరింగ్ సెల్ అటవులను మరింత సురక్షితం చేస్తుందని, సిబ్బందికి మద్దతు ఇస్తుందని, రాష్ట్రంలో వన్యప్రాణుల భవిష్యత్తును కాపాడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, వైల్డ్‌లైఫ్ చీఫ్ వార్డెన్ ఎలు సింగ్ మేరు, డైరెక్టర్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రగ్మ హాస్పిటల్ ఘనంగా ప్రారంభం

## వైద్య రంగంలో దూసుకెళ్తున్న ప్రగ్మ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్






**ఇబ్రహీంపట్నం,తుర్కయంజాల్, 25 నవంబర్, (నగర నిజం) :** తుర్కయంజాల్ మెయిన్ రోడ్ పై రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా ప్రగ్మ హాస్పిటల్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వంశీ మోహన్, రేడియాలజిస్ట్ డాక్టర్ కార్తీక్, తదితరులు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. తుర్కయంజాల్ ప్రాంతంలో ప్రగ్మ హాస్పిటల్స్ మూడవ బ్రాంచ్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలకు సమీపంలోనే అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కొత్త బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటివరకు స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సిటీ లోకి ప్రయాణించి వైద్యం పొందాల్సి వచ్చేదని, ఇకపై ఆ సమస్య పూర్తిగా తీరనుందని చెప్పారు.కార్పొరేట్ స్థాయిలోనే సదుపాయాలు, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, స్పెషల్ రూమ్స్, జనరల్ వార్డ్, అత్యవసర సేవలు, ఎమ్మారై , సిటీ స్కాన్, ల్యాబ్, డయగ్నస్టిక్ సేవలు, స్పెషలిటీ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజీలు, చిన్న పిల్లల వైద్యం, వృద్ధుల ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్, హృదయ సంబంధిత పరీక్షలు , అన్ని రకాల ఇన్సూరెన్సు,ఆరోగ్య శ్రీ సేవలు అందించే విధంగా సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో చికిత్స అందించడమే తమ ధ్యేయమని తెలిపారు. సమాజానికి తిరిగి సేవ చేయాలనే ఉద్దేశంతో త్వరలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, ఆరోగ్య జాగృతి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ప్రారంభోత్సవంలో భాగంగా స్థానికంగా ఉండే షైన్ ఓల్డేజ్ హోమ్ లోని వృద్ధులకు సేవా భావంతో ఆహారం పంపిణీ నిర్వహించారు. త్వరలోనే స్థానికులకు ఉచిత ఆరోగ్య కార్డ్ అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వైద్య బృందం, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో, స్థానికులు, ప్రజలు పాల్గొన్నారు.








# చేగూర్ ఉమ్మడి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివ శంకర్ గౌడ్





**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం** షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు నందిగామ మండల పరిధిలోని చేగూర్ ఉమ్మడి గ్రామాలలో బండోని గూడ, బుగ్గోనీగూడ, వెంకమ్మ గూడ, గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేశారు. ఈ మేరకు స్వయం సహాయక సంఘాలకు చెందిన సభ్యులకు మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎంపీపీ. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరలను తయారు చేయించిందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలుదొక్కుకుంటూ అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మీనా, చేగుర్ సింగిల్విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ బండి మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ సిఐటి మాల్ రెడ్డి, వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, బుగ్గోనీగూడ మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు, చేగుర్ మాజీ ఉపసర్పంచ్ రేనట్ల అంజమ్మ, బండోనీగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, గుండాల సాములయ్య, గుండాల వేణుగోపాల్, బుగ్గ శ్రావణ్, బుగ్గ సాలయ్య, బుగ్గ నరసింహ, చేగుర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గునుగుర్తి రాజశేఖర్, బండోనీగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు యాదయ్య, మరియు జాలగూడం ఆంజనేయులు, టీచర్ పాండు, మాజీ వార్డు సభ్యులు తదితర అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# దాహార్తిని తీర్చినా వెంకమ్మగూడ గ్రామానికి చెందిన చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్






- మూడు లక్షల సొంత ఖర్చులతో 2వ, 3వ, 7వ వార్డులో మూడు బోరు డీలింగ్ బోర్ మోటార్ ఏరుపటు.
- చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, వెంకమ్మగూడ ను అభింధించిన కాలనివాసులు

షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 25 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో గ్రామంలో 2వ, 3వ, 7వ వార్డులో వార్డులో కాలనీ వాసులు నీళ్ల ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని తన సుమారు మూడు లక్షల సొంత కర్చుతో కాలనీ వాసులకు 2వ, 3వ, 7వ వార్డులో బోర్ డ్రిల్లింగ్ చేసి బోరు మోటార్ ను ఇప్పించిన చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ (కృత్జ్ఞతలు తెలిపిన కాలనీ 2వ, 3వ, 7వ వార్డులో ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కాలనీ వాసులు మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE